నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 4 సంచిక: 286 సోమవారం,09 మార్చ్ 2026 పేజీలు - 8 వెల : 3/-




## మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలు : కేసీఆర్



హైదరాబాద్ :**వాస్తవ తెలంగాణ** మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలని, దేశాభివృద్ధిలో పురుషుడితో సమానంగా స్త్రీ భాగస్వామ్యం ఇమిడివున్నదని కేసీఆర్ తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సంతానోత్పత్తి అనే అనివార్యమైన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత స్త్రీకి ప్రకృతి కేటాయించిందని, మానవ మనుగడను కొనసాగించే ప్రత్యేక కర్తవ్యాన్ని అనేక కష్టాలతో నిర్వర్తిస్తున్న మహిళ త్యాగశీలి అని కేసీఆర్ కొనియాడారు.

(మిగతా 2లో..)

## రోగులకు సరైన వైద్యం అందుతుందా..?

**ఆసుపత్రి సేవలపై రోగులతో మాట్లాడిన కలెక్టర్**
**ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.**
**ఎక్స్‌రే, డయాలసిస్ సేవలు త్వరగా ప్రారంభించాలి**
**100 పడకల ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి**
**పట్టణ కేంద్రం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**స్టేషన్ ఘన్‌పూర్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విస్తృత పర్యటన**

**స్టేషన్ ఘన్ పూర్, వాస్తవ తెలంగాణ** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం విస్తృతంగా పర్యటించి పలు ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నిర్మాణంలో ఉన్న 100పడకల ఆసుపత్రి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలను ఆయన సందర్శించారు. మొదటగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సంద ర్శించి ఆసుపత్రి పరిసరాలు, మందుల లభ్యత, టాయిలెట్లు, వార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ప్రతి వార్డు పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. అవసరమైన మం దులు ఎప్ప టికప్పుడు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు




సూచించా రు. (మిగతా 2లో..)




## జేడీ(యూ)లో చేరిన నితీష్ కుమారుడు నిశాంత్



పాట్నా : **వాస్తవ తెలంగాణ** బీహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ నేడు అధికారికంగా జేడీ(యూ)లో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిశాంత్ పార్టీలో చేరారు. తన తండ్రిలాగే నిశాంత్ కుమార్ (40) ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. జెడి(యు) అధినేత రాజ్యసభకు వెళ్లి ముఖ్యమంత్రి పదవిని ఖాళీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ... నిశాంత్ కుమార్ పార్టీలోకి ప్రవేశించారు. ఆ పదవి ఇప్పుడు మిత్రపక్షమైన బిజెపికి దక్కనుంది. పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ మాట్లాడుతూ ... " ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీరందరూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను ప్రయత్నిస్తాను. గత 20 ఏళ్లలో నా తండ్రి చేసిన సేవలకు నేను గర్విస్తున్నాను. బీహార్, మొత్తం దేశం గర్విస్తుంది. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తాను. బీహార్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యం. నా తండ్రి నితీష్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం.. దానిని స్వాగతిస్తున్నా " అని అన్నారు. అనంతరం సంజయ్ ఝా మాట్లాడుతూ .... నితీష్ రాజ్యసభకు వెళుతున్నప్పటికీ, బీహార్ ప్రభుత్వం 2030 వరకు ఆయన మార్గదర్శకత్వంలో పనిచేస్తూనే ఉంటుంది అని చెప్పారు. నితీష్ కుమార్ రాజీనామా తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వంలో నిశాంత్‌ను డిప్యూటీ సిఎంగా చేయాలని "ఏకగ్రీవ" నిర్ణయం తీసుకున్నారని, నితీష్‌కు సన్నిహితుడిగా భావిస్తున్న హర్నౌత్‌కు చెందిన జెడి(యు) ఎమ్మెల్యే హరి నారాయణ్ సింగ్ పేర్కొన్నారు, ఈ వాదనను ఇతర శాసనసభ్యులు ఇప్పటివరకు ఖండించారు.

## రాష్ట్రపతి పర్యటన వేళ ప్రొటోకాల్ పాటించలేదంటూ ... పశ్చిమ బెంగాల్ కు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ : **వాస్తవ తెలంగాణ** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ ... కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తికి లేఖ రాశారు. శనివారం బాగ్డోగ్రా విమానాశ్రయం సమీపంలో జరిగిన గిరిజన సంఘం అంతర్జాతీయ సంతాల్ సదస్సు కార్యక్రమంలో తక్కువమంది హాజరు కావడం పట్ల రాష్ట్రపతి ముర్ము నిరాశ వ్యక్తం చేశారు. వేదికను బిధాన్ నగర్ నుండి మార్చాలనే నిర్ణయాన్ని ప్రశ్నించారు. అయితే, భద్రత, ఇతర లాజిస్టిక్ కారణాలను చూపుతూ, అధికారులు వేదికను బాగ్డోగ్రా విమానాశ్రయానికి సమీపంలోని గోషైపూర్‌కు మార్చారని వివరణ ఇచ్చారు. ముర్ము మాట్లాడుతూ .... "ఆ కార్యక్రమాన్ని బిధాన్‌నగర్‌లో నిర్వహించి ఉంటే బాగుండేది. అక్కడ తగినంత స్థలం ఉంది. చాలా మంది హాజరు కావచ్చు. కానీ రాష్ట్ర యంత్రాంగం అక్కడ సమావేశానికి ఎందుకు అనుమతించలేదో నాకు తెలియదు. ఈరోజు కార్యక్రమానికి ప్రజలు ఇక్కడికి రావడం కష్టంగా ఉండే ప్రదేశంలో జరుగుతోంది. బహుశా రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సంక్షేమం అక్కర్లేదు, అందుకే వారు ఇక్కడికి రాకుండా నిరోధించబడ్డారు " అని ముర్ము అసహనాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంగా



పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మును అవమానించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆరోపిస్తూ, ఇది సిగ్గుచేటు, అని, టిఎంసి పాలన 'నిజంగా అన్ని పరిమితులను దాటిందని' ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ... రాష్ట్రపతి పర్యటన వేళ ప్రొటోకాల్ పాటించలేదంటూ ... కొన్ని అంశాలకు వివరణ ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసింది.

## కేంద్రం అభివృద్ధికి సహకరించడం లేదనడం సరికాదు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి



**వాస్తవ తెలంగాణ** జగిత్యాల ప్రతినిధి, మార్చి 08 : భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ..మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అవే ఆకాంక్షించారు. కానీ రాజకీయాలలో మహిళలను అణగదొక్కే ఆలోచనలు జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయని ఆరోపించారు. నిన్న స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదని అన్నారు. కానీ నియోజకవర్గ పరిధిలో గల రోల్లవాగు ప్రాజెక్ట్ గురించి ఎంపీ అరవింద్ కేంద్ర మంత్రిని లిఖితపూర్వకంగా అడగగా, దానికి కేంద్ర మంత్రి సంబంధిత లేఖలో పరివేశ్ 2.0 పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రపోజల్ పెట్టలేదని స్వయానా కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా తెలిపారన్నారు. నగర్ వాన్ లాల్ యోజనా కింద ఎంపీ జగిత్యాల నియోజకవర్గంకి 02 కోట్లు శాంక్షన్ చూపించగా, మొదటి విడత 1.4 కోట్లు విడుదల అయ్యేయి, దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వంకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేక పోవడం వల్ల మిగిలిన 60 లక్షలు విడుదల చేయలేదని కేంద్ర మంత్రివర్యులు భూపేందర్ జి లిఖియాహపూర్వకంగా అందించడం జరిగింది. 1.4 కోట్ల వివరాలు ఏవీ అని ప్రజలకు తెలపాలని ఎమ్మెల్యేను భోగ శ్రావణి డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి ఎన్ హెచ్ 61 , 63 కింద బ్రిడ్జిలు, అండర్పాస్ లు ఎంపీ అరవింద్ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు. ఎమ్మెల్యేకు ఈ విషయం కూడా తెలీధా అని ప్రశ్నించారు. జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్ ఎందుకు చేయలేకపోతున్నారన్నారు. ప్రధానినీ చదువుకోలేదని ఎమ్మెల్యే విమర్శించడం ఏమిటీ.మోడీ పేరు ఉచ్చరించే అర్హత లేదు మీకు లేదని, వారిని వివిధ దేశాధి నేతలే అనుసరిస్తున్న పరిస్థితి ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్రియ విద్యాలయం వల్ల పట్టణ, గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది, సీబీఎస్సీ నుంచి మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది, దీనికి ఏమ్మెల్యే ఎందుకు అడ్డపడ్తున్నారు..10 ఎకరాల స్థలం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు..చలిగల్ లో కాకుండా మీ సొంత లాభం కోసం మీ గ్రామంలో ఏర్పాటు చేయాలని ఎందుకు అంటున్నారు. మామిడి మార్కెట్ కు 25 ఎకరాల స్థలం ఇచ్చిన మీరు కేంద్ర విద్యాలయంకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు.. ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఛైర్పర్సన్ గా నేను ఉన్నపుడు ఎవరితో మాట్లాడినా మీరు తట్టుకోలేకపోయారని, నేను మున్సిపల్ ఛైర్పర్సన్ గా వున్నపుడు మీరు ఎలా ఎమ్మెల్యే నో అలాగె కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ, అరవింద్ అన్న ఎంపీ మీరు అభివృద్ధి గురించి అందరిని కలిసి పని చేస్తున్నా అని అన్నారు కదా..అలాగే అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని వెళ్తేనే కదా నా మీద అక్కసు ఎందుకు..నేను ఎంపీ అరవింద్ తోనే కాదు మ్మెల్సీ జీవన్ రెడ్డితో కూడా మంచిగా ఉండేదని ఎప్పుడు కూడా అందరితో కలిసి ఉంటా, మీకు ఎంపీతో మాట్లాడితే కోపం ఎమ్మెల్సీతో మాట్లాడితే కోపం, నిన్ను ఎమ్మెల్యే చేసిన కవితతో మాట్లాడితే కోపం, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో మాట్లాడిన కోపం..ఆఫీసర్ ల తో మాట్లాడితే తటుకోవు అన్నారు. నా మున్సిపల్ ఎంప్లాయ్ కూతురు కరోనా టైం లో సీరియస్ ఉంటె ఎంపీతో మాట్లాడితే వెంటనే రెయిన్బో హాస్పిటల్ వెళ్లి వాళ్లకు తన ఫౌండేషన్ నుంచి హెల్ప్ చేశారు, అప్పుడే అన్నారు మంచి భవిష్యత్ ఉంది అమ్మ మీకు మీలాంటి మహిళా నాయకురాలు రాజకీయాల్లో రాణించాలి అని అన్నారు. నువ్ ఎంత మంది వేరే పార్టీ నాయకులని అడిగావు పార్టీ మారమని, మిమ్మల్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చిన కవిత జైలులో ఉంటే కనీసం కలవకుండా రాత్రికి రాత్రి దొంగ లాగా వెళ్ళి పార్టీ మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. నా పదవికి రాజీనామా చేసినాక ఒక నేల తరువాత పెద్దలు ఈటెల రాజేందర్ అన్న, అరవింద్ అన్న నా ఇంటికి వచ్చి ఆడబిడకు అన్యాయం జరిగింది.

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట: సీతక్క



హైదరాబాద్, మార్చి 08: **వాస్తవ తెలంగాణ** నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీతక్క ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సెర్ఫ్ కుటుంబసభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వైద్య ఆరోగ్యశాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.మహిళలకంటూ ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి 1975లో గుర్తించిందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఒక సోషలిస్టు జర్మనీ నాయకురాలు క్లారా జేట్కిన్ మహిళల సమస్యల మీద పోరాటాలు చేశారని వివరించారు. కర్మాగారాల్లో మహిళలకు వేతనాలు స్వల్పంగా ఉండేవన్నారు. కనీసం ఓటు హక్కు కూడా మహిళలకు లేదని చెప్పారు. కానీ మహిళలు పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని వివరించారు. అవకాశం ఇస్తే అంతరిక్షంలోకి వెళ్తారని మహిళలు నిరూపించారన్నారు. కుటుంబాలు, పంట పొలాల నుంచి అంతరిక్షం వరకూ అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. పంట పొలాల్లో 80 శాతం పని మహిళలే చేస్తారని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. (మిగతా 2లో..)

# రోగులకు సరైన వైద్యం అందుతుందా..?

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా ఆదేశిం చారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలుసు కుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి సరైన వైద్యం అందుతుందా..? డాక్టర్లు సమయానికి అందుబాటులో ఉంటు న్నారా అనే విషయాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే సేవలను వెంటనే ప్రారంభించాలి. డయాలసిస్ సేవలను కూడా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**100 పడకల ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్:**

స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి, ఇంకా పెండిం గ్‌లో ఉన్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

**నిర్లక్ష్యం చేస్తే వహిస్తే సహించను: కలెక్టర్ సందీప్ కుమార్**

చివరగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. అక్కడి ప్రతి గది నిర్వహణను స్వయం గా పరిశీలించారు. కార్యాలయ నిర్వహణను క్రమబద్ధంగా ఉంచాలి. ప్రజలకు సేవలు అందించే కార్యాలయం పరిశుభ్రంగా ఉండెలా చూసు కోవాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే వహిస్తే సహించనని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ నీల రాజమ్మ,వార్డు సభ్యు లు కలెక్టర్‌ను మర్యాద పూర్వక కలిసారు. ఈ సందర్భంగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్క రించేలా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆర్‌అండ్ బి అధికారులు, స్టేషన్ ఘన్ పూర్ మున్సి పల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట: సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. వినూత్న వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాలను ఈ రోజు సన్మానించుకున్నామని చెప్పారు. వారు తెలంగాణ మహిళా సమాజానికి ఆదర్శప్రాయులని తెలిపారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారు.. కానీ తమ గురించి ఆలోచించే సమయం వారికి దొరకదన్నారు. అందుకే మహిళలకు ఆరోగ్యంగా పని చేసే శక్తి ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆడ పిల్లలు ఉన్నారని గుర్తు చేశారు. అందుకే వారికి ఆడవారి ఇబ్బందులు తెలుసునన్నారు. కాబట్టి మనకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. లోన్ బీమాతోపాటు ప్రమాద బీమాతో వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్‌లు ఇప్పించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. హైటెక్ సిటీలో రూ.వందల కోట్ల విలువైన మార్కెట్‌ను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ నాయకత్వంలో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయని వివరించారు. ఇప్ప పువ్వు లడ్డూలు మొదలుకొని రైస్ మిల్లుల నిర్వహణ వరకు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్లకు మహిళలు ఓనర్లు అవుతున్నారని మంత్రి సీతక్క సంతోషం వ్యక్తం చేశారు. బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చే గదుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకు సంబంధించిన గదుల నమూనాను మంత్రులు సీతక్క, దామోదర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండారు శోభారాణితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలు : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆకాశంలో సగమై, అపారమైన శక్తి సామర్థ్యాలు కలిగివున్న మహిళా లోకానికి అన్ని రంగాల్లో పురుషునితో సమానమైన అవకాశాలను మరింతగా అందించినప్పుడు మాత్రమే కుటుంబాభివృద్ధి సంపూర్ణ మవుతుందని, తద్వారా సమాజ, దేశ, ప్రపంచాభివృద్ధి ఫరిడవిల్లుతుందని కేసీఆర్ తెలిపారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఅఎ =వటవతీవఅఎవ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అనంతర స్వయంపాలనలో తెలంగాణ మహిళల పాత్ర గొప్పదని వివరించారు. మహిళా సాధికారత దిశగా, వారి సంక్షేమం, ప్రగతికోసం పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అమలు చేసిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళా సాధికారతను మరింతగా పెంచే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరమున్నదని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విద్యార్థినులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 8 : **వాస్తవ తెలంగాణ** ఉక్కు మహిళ సోనియాగాంధీ సంకల్పంతోనే తెలంగాణ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈరోజు(ఆదివారం) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రజాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహిళలకు ఎప్పుడూ గుర్తింపు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దేశంలో ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. కీలకమైన శాఖలను మహిళా అధికారులు సమర్థంగా నడిపిస్తున్నారని ప్రశంసించారు.వెయ్యి బస్సులకు మహిళలు యజమానులుగా ఉన్నారని ప్రస్తావించారు.తెలంగాణ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్‌లో పెట్టి ప్రపంచానికి అందిస్తున్నామని చెప్పుకొచ్చారు.మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

**ఐడియాలజీతో యుద్ధం చేస్తే మంచి ఫలితాలు..**

ఇటీవల మావోయిస్టుల లొంగుబాటులోనూ మహిళా అధికారులే కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, నిర్వహణ బాధ్యతలూ అప్పగించామని వ్యాఖ్యానించారు. దేశంలో మహిళల శ్రమకు గుర్తింపు, తగిన ఫలితం లేదన్నారు. మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. దేశంలో కుల, జెండర్ వివక్ష ఉందని తెలిపారు. అమెరికాలో కూడా వివక్ష ఉంది.. కానీ అక్కడ కష్టానికి గుర్తింపు ఉంటుందన్నారు. ఇక్కడ మాత్రం కష్టపడేవారికి గుర్తింపు ఉండదని చెప్పుకొచ్చారు. కష్టపడేవారికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అన్ని సంస్థలపైనా ఉంటుందన్నారు. అదే ఐడియాలజీతో యుద్ధం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని వెల్లడించారు.

**మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే మా లక్ష్యం..**

మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రణాళికలను తయారు చేశామని వివరించారు. హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ నగరంగా మార్చాలని సూచించారు. చంద్రబాబు, వైఎస్సార్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని అన్నారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను బయటకు పంపిస్తామని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేయాలంటూనే.. ప్రభుత్వాన్ని ఏం చేయొద్దంటున్నారని అన్నారు. ఇటీవల ఓ అపార్ట్‌మెంట్ విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

**ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తాం..**

2026 డిసెంబర్ నాటికి పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఆటోలనూ ఎలక్ట్రిక్‌గా మార్చుతామని అన్నారు. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారు. గాంధీ విగ్రహం కట్టడానికి రూ.500కోట్లు అని ప్రతిపక్షాల నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. గాంధీ విగ్రహానికి రూ.70కోట్లే ఖర్చవుతుందని స్పష్టం చేశారు. ఈ విగ్రహం దగ్గర విజ్ఞాన కేంద్రానికి రూ.100కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. మహిళలకు రక్షణ మాత్రమే కాదని.. అవకాశాలు కూడా కల్పిస్తామని వివరించారు. సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారంపై ఫిర్యాదులు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే ప్రతిపక్షాల నేతలు ఎందుకు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇటీవల ఓ అపార్ట్‌మెంట్ విషయంలో రాద్ధాంతం చేశారని దుయ్యబట్టారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా..? , తొలగింపులు వద్దంటున్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# దోమడుగు నల్ల పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలో గల శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాజశేఖర్, పటాన్చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డపోతారం కట్ట మైసమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డపోతారం మున్సిపల్ కేంద్రంలో గల శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాలు పండుగ, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం



**జహీరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ //** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జోన్ ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ పాశుద్ధ్య కార్మికులకు ఎస్ జి టి యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,యస్ జి టి యూ,జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య మాట్లాడుతూ ... మహిళ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాల పిల్లలు మంచిగా చదువుకోవాలని, పారిశుద్ధ కార్మికులకు గౌరవ వేతనంగా నిర్ణయించి చెల్లించాలని, మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు , అఘాయిత్యాలు అరికట్టి, మహిళలకు రక్షణంగా ఉన్న నిర్భయ చట్టం సక్రమంగా అమలు పరచాలని, ప్రభుత్వాలను కోరడం జరిగింది. మహిళలు వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, యస్ సి,యస్ టి,ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు దేవి సింగ్, టీ బేస్ నాయకులు జైసింగ్ ,యస్ జి టి యూ,జహీరాబాద్ మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ శివశేఖర్ ,అధ్యక్షులు విశ్వనాథ్, ఉపాధ్యక్షులు విజయ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్ , జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ షకీల్, మొగుడంపల్లి అధ్యక్షులు బానోత్ కిషన్,న్యాల్కల్ మండల గౌరవ అధ్యక్షులు కే,కిష్టయ్య, షకీల్ హైమాద్ కంప్యూటర్ ఆపరేటర్ ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని మహిళా పరిశుద్ధ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# మహిళా దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మహిళాలకు ఫ్రీ బస్సు ఏర్పాటు...

మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నా కప్పెరా సాయి కిరణ్ గౌడ్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఆదివారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సాకారం తో మల్లాపూర్ డివిజన్ మరియు శక్తి సాయి నగర్ డివిజన్ రహదారి మీదగా బోడుప్పల్ కు నూతన బస్సు ను మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, సినీయర్ నాయకులు నెమలి అనిల్ ,బెల్లం గట్టయ్య, దంతురి రాజు ,పి. జి. సుదర్శన్ డివిజన్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్, మెరుపుల బాలరాజ్ ,జెమిలా బేగం, ఎస్ వి.కిట్టు బెల్లం శ్రీను టిల్లు ముదిరాజ్ డివిజన్ జెనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కరుణాకర్ గౌడ్ పార్వతాలు డివిజన్ వైస్ ప్రాసిడెంట్ జానీ భాయ్ ఉపేందర్ విజయ్ రెడ్డి నిర్మల శైలజ లావణ్య సునీతా యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపల్లి దయారా కందడి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించినా కేటీఆర్..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఈ నెల 19వ తేదీన మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, కల్పన ల 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కీసరలోని రాంపల్లి దాయారలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా ప్రారంభించారు. మల్లారెడ్డి ప్రధాన అనుచరుడు కందాడి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో మొత్తం 86 జట్లు తలపడుతున్నాయి. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.1 లక్ష, రన్నరప్‌కు రూ.50 వేల నగదు బహుమతి అందజేయనున్నారు.

## పేదలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం - కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి




**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల నేపథ్యంలో ఆదివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో మా అంబి సేవా సమితి అధ్యక్షులు దిననాథ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ వినాయక ఆసుపత్రి వైద్య బృందం చే నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు శిబిరం ద్వారా అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన మా అంభి మహిళా సేవా సమితి సభ్యులుతో పాటు వైద్య సేవలు అందించిన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య శ్రద్ధ పాటించాలని సూచించారు. వైద్య శిబిరంలో వైద్య బృందం దాదాపు 300 మంది మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిహారిక రెడ్డి, గోపాలమ్మ,కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్, రాజారాం, దుర్గవతి దేవి, ప్రమీలదేవి, పరంశీల, ఆశ, పునందేవి, లకన్ సింగ్, మహేందర్ రెడ్డి, ఉద్యానంద్, ధర్మేందేర్, శ్రవణ్, జితేందేర్ యాదవ్, ఉమాకాంత్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, కాలనీ మహిళలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- దోమడుగు బోనాల్లో వైభవంగా ప్రత్యేక పూజలు
- వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** నల్లపోచమ్మ దయతో ప్రజల సుభిక్షంగా ఉండాలని వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు వార్డులో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పురపాలక సంఘం వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పోచమ్మ దీవెనతో గుమ్మడిదల ప్రజలు ఆయురారోగ్యాలతో, సంతోషసమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. పురపాలక పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో కౌన్సిలర్లు అభి శెట్టి రాజశేఖర్, రాజిరెడ్డి సోనీ శేఖర్ రెడ్డి, వరలక్ష్మి కృష్ణ, ప్రమీల సంజీవరెడ్డి, మాధవి సత్యనారాయణ, పద్మ వెంకట్రాంరెడ్డి అనంతారం మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, వెంకటేష్, మురళి, పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో భద్రకాళి, వీరభద్ర స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి దంపతులు, ఈవో శశిధర్ గుప్తలు గణపతి హోమ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలతోపాటు ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రతాప్ రెడ్డి దంపతులు వీరభద్ర స్వామిభద్రకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమ బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ చైర్మన్ పాలకమండలి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు అర్చకులు అలాగే ఆలయ పర్యవేక్షకులు సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్నరు.

## మహిళా దినోత్సవం సందర్భంగా శానిటేషన్ మహిళా వర్కర్ కు సన్మానం

సన్మానం చేసిన దుబ్బాక 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్



**దుబ్బాక,వాస్తవ తెలంగాణ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు 18వ వార్డులో శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులను శాలువాతో సన్మానించిన దుబ్బాక 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు వార్డులను శుభ్రంగా ఉంచడం వారికి అభినందనలు తెలిపారు ప్రపంచంలో మహిళలు అనుకుంటే సాధించలేని ఏదీ లేదు ఇంట్లోనే కాదు ప్రజల సేవ చేసే కార్యక్రమం కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరం అంతర్జాతీయ మహిళా దినోత్సవశుభాకాంక్షలు కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులందరికీ శుభాకాంక్షలు కలివేముల సుమిత్ర అడ్వకేట్



**వాస్తవ తెలంగాణ పత్రిక ప్రతినిధి పుల్కల్** ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః: ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారు అంటే ఆ ఇల్లు లేదా సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది యత్రైతాస్తున పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః: ఎక్కడైతే స్త్రీలకు గౌరవం లభించదో, అక్కడ చేసే ఏ పనులైనా, ఎంతటి గొప్ప కార్యాలైనా ఫలితాన్ని ఇవ్వవు నిష్ఫలమవుతాయి మహిళలను గౌరవిద్దాం మెరుగైన సమాజం నిర్మిద్దాము శృష్టిలో మహిళలు పురుషులు సమానం కాదు! మహిళలే ఎక్కువ (స్త్రీ లు పురుషులు చేసే ఏ పనైనా చేయగలరు! అని ఆమె అన్నారు ప్రతి సంవత్సరం మార్చి 8 న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈ రోజు మహిళల సాధనలను గుర్తించి, వారి కృషిని గౌరవించే రోజు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది.ఒక మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు. ఆమె తల్లి, అక్క, చెల్లి, గురువు, నాయకురాలు వంటి అనేక పాత్రలు పోషిస్తుంది. ఒక కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలలో ఉంది. మన దేశంలో కూడా ఎంతో మంది గొప్ప మహిళలు ఉన్నారు. ఉదాహరణకు సరోజిని నాయుడు , ఇందిరా గాంధీ , కల్పనా చౌలా , మరియు మదర్ థెరిస్సా వంటి వారు తమ ప్రతిభతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. వారు మనకు స్ఫూర్తి.మహిళలు చదువుకుంటే కుటుంబం అభివృద్ధి చెందుతుంది. కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే మహిళలకు విద్య, గౌరవం మరియు సమాన హక్కులు చాలా ముఖ్యమైనవి.మనందరం మహిళలను గౌరవించాలి, వారికి సహాయం చేయాలి మరియు వారి కలలను నెరవేర్చడానికి ప్రోత్సహించాలి.చివరిగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే ---ఇప్పటికి దేశంలో మహిళలకు రక్షణ కరువైంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు.

## హైకోర్టులో స్టే ఉన్న యదేచ్ఛగా రాళ్లకత్వలో క్రషర్ పనులు

**అధికారులు చర్యలు తీసుకోవాలని రాళ్లకత్వ గ్రామస్తుల డిమాండ్**

**సంబంధిత అధికారులకు మెమొరండం సమర్పించిన రాళ్లకత్వ గ్రామస్తులు**




**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న క్రషర్ యూనిట్లపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా క్రషర్ యజమానులు దొంగచాటుగా పనులు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాళ్లకత్వ గ్రామానికి చెందిన ప్రజలు సంబంధిత అధికారులను కలిసి హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్ ప్రతులను అందజేస్తూ మెమోరాండం సమర్పించారు. కోర్టు స్పష్టంగా పనులు నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ, రాత్రి సమయంలో రహస్యంగా క్రషర్ పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామంలో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఈ క్రషర్ యూనిట్లు కొనసాగుతాయనే ఆందోళన వ్యక్తం చేసిన గ్రామస్తులు, అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. రాత్రి, పగలు నిరంతరం మానిటరింగ్ నిర్వహించి ఎటువంటి పనులు జరగకుండా చూడాలని సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రషర్ పనులను పూర్తిగా నిలిపివేయాలని రాళ్లకత్వ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ:** అమీ న్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నా మని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని శంకర్ గ్రీన్ హోమ్స్ లో ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారి ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలో కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు వేయించడం జరిగిందని గుర్తు చేశారు. విద్యుత్ సమస్యను సైతం పరిష్కరించేందుకు అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయినప్పుడే ప్రగతి మరింత ముందుకు వెళుతుందని తెలిపారు. అనంతరం నవ్య రోడ్డు లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన భవనం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవనం సమీపంలోనే నిర్మిస్తున్న ఆంజనేయస్వామి, అష్టలక్ష్మి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్దేశిం చిన గడువులోగా దేవాలయ పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండు రంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, దాసు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు..

నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

కిష్టారెడ్డిపేట మల్లన్న దేవాలయం విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్..





**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని.. నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి ముత్యాలమ్మ సన్నిధిలో విజయోత్సవ పూజలు

- గుమ్మడిదల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆధిక్యం
- 22 వార్డుల్లో 15 వార్డులు కైవసం
- నాలుగు గ్రామపంచాయతీల్లో ఘన విజయం
- మొక్కు చెల్లించిన రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో పూజలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు గాను 15 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నారు. మున్సిపాలిటీ స్థాయిలో స్పష్టమైన మెజార్టీ సాధించడం పార్టీకి రాజకీయంగా బలాన్ని చేకూర్చింది. అదే విధంగా మండలంలోని 8 గ్రామపంచాయతీలకు గాను 4 గ్రామపంచాయతీల్లో ఘనవిజయం నమోదు కావడం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది. ఈ విజయాల నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముందుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో వెలిసిన బండి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అర్చనలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో సాధించిన విజయాన్ని అభివృద్ధి కార్యక్రమాల రూపంలో ప్రజలకు అందిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామాల పురోగతికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సద్ది విజయభాస్కర్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కొమ్ము శ్రీను, సదానంద రెడ్డి, రాయపు రెడ్డి, మొగులయ్య, సూర్యనారాయణ, ఆంజనేయులు, సంజీవరెడ్డి, అర్జున్ గౌడ్ నరసింహారెడ్డి, భాస్కర్, జయపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు సిజిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




**మిరుదొడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిగిరి అమర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధి అని అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండాలని మహిళా అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కొండ కనకరాజు పెద్ది రాజు వేముల భూపాలు మొయ్య బాలయ్య వేముల మహేష్ ఎర్రోళ్ల బాలరాజు ఉప సర్పంచ్ భాస్కర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులకు సన్మానం

సన్మానం చేసిన దుబ్బాక 12వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు



**దుబ్బాక,వాస్తవ తెలంగాణ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు 12వ వార్డులో శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులను శాలువాతో సన్మానించిన దుబ్బాక 12వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచంలో మహిళలు అనుకుంటే సాధించలేని ఏదీ లేదు ఇంట్లోనే కాదు ప్రజల సేవ చేసే కార్యక్రమం కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరం ఏదేమైనా మరొకసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండి రాజు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఆసిఫ్ నాయకులు పర్స స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నాగర్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించినా వారిపై కేస్ నమోదు..



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ ఆలేటి మల్లేశ్, పి.సి. 12982, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ వారు 07.03.2026 తేదీన రాత్రి 21:00 గంటల సమయంలో తాను పెట్రోల్ కార్--1 ఇన్‌చార్జ్‌గా, డ్రైవర్ . శ్రీను, హెచ్.జి. 421 తో కలిసి విధులు నిర్వహిస్తున్న సమయంలో, తేదీ 08.03.2026 నాడు రాత్రి 00:30 గంటలకు సాయి కుమార్ అను వ్యక్తి నుండి నుండి సి ఎస్ నగర్, ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో శబ్ద కాలుష్యం జరుగుతోందని డైల్ 100 ద్వారా ఫిర్యాదు వచ్చింది.వెంటనే వారు అక్కడికి చేరుకొని ఊ08ఖూ1565 నంబరు గల అశోక్ లేలాండ్ వాహనంపై నడుస్తున్న ప్యాడ్ బ్యాండ్/డి జే ను నిలిపివేశారు. ఆ సమయంలో డి. సందీప్ అనే వ్యక్తి పోలీసుల విధుల్లో అడ్డుపడి, అట్టి బండిని పోలీస్ స్టేషన్కు తరలిస్తుండగా సందీప్ అడ్డుపడి బండిని ఒక్కణుడి పంపి వేశాడుపంపి వేశాడు . అదేవిధంగా పోలీసులను అడ్డుకొని వారి విధులకు ఆటంకం కలిగించాడు. తరువాత మరల 01:36 గంటలకు అదే ప్రాంతంలో శబ్ద కాలుష్యం జరుగుతోందని చాకలి వెంకటేశం నుండి మళ్లీ డైల్ 100 ద్వారా ఫిర్యాదు వచ్చింది. ఆ ఫిర్యాదు అందుకున్న వెంటనే పెట్రోల్ కార్ సిబ్బంది, నైట్ డ్యూటీ ఆఫీసర్ జె. నర్సిరెడ్డి, ఎస్.ఐ., అలాగే బ్లూ కోల్ట్ వాహనం సిబ్బంది పి.సి. 5977 మరియు హెచ్.జి. 1728 కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు.అక్కడ కొంతమంది వ్యక్తులు పెద్ద శబ్దంతో గందరగోళం సృష్టిస్తూ కనిపించారు. ఆ సమయంలో డి. సందీప్ తన సహచరులు పవన్ మరియు విశాల్‌తో కలిసి, తాము స్థానికులమని చెప్పుకుంటూ, పోలీసు సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి, అక్కడ వీధిలో ఉన్న మల్లేషన్న కానిస్టేబుల్ ని గల్లా పట్టుకుని ఎవర్రా మీరు ఇక్కడికి వచ్చారని నెట్టివేసి , తోసివేసి వారి విధులను నిర్వర్తించకుండా అడ్డుకున్నారు. పోలీసు సిబ్బంది వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా, వారు అక్కడి నుండి పారిపోయారు. కావున రాత్రిపూట అధిక శబ్దాలతో ప్రజలకు భయభ్రాంతులకు తొలగిస్తూ వాటిని ఆపడానికి ప్రయత్నించిన పోలీస్ సిబ్బంది విధులను అడ్డుకొని పోలీసులకు ఆటను కలిగించిన సందీప్ విశాల్ పవన్ పై పోలీస్ పరిధిలో సెక్షన్ 132 ,221,223(ఋ) ,292 తీవ 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్ 3 (10) శీ తెలంగాణ టౌన్ న్యూసెన్స్ యాక్ట్ 21/76 సి పీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరిగింది

ఇందులో భాగంగా ఈరోజు ఉదయం సందీప్ పవన్ విశాల్ ముగ్గురు ఎల్లారెడ్డిగూడెంలో ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు ముగ్గురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకోవచ్చి విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు. దాంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగింది.

# HPV వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హ్యూమ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగలక్ష్మి, ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

# కీసర సర్కిల్ లో ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక 99..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్-01 పరిధిలోని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా 3వ రోజు (08/03/2026) సర్కిల్ పరిధిలోని సాయి శ్రీ రెసిడెన్సీ, దమ్మాయిగూడ, ఉప్పర్ పల్లి జిల్లా పరిషత్ ప్రాథమికొన్నతా పాఠశాలవద్ద, నందమూరి నగర్. జవహర్ నగర్, జ్యోతి రావు కాలనీ , అంబేత్కర్ నగర్, శివ శివాని కాలనీ ఫేస్ - ××, దేవరయంజాల్, షామీర్ పేట్ డివిజన్, ఎస్ వి ఎస్ హాస్పిటల్ రోడ్డు, తూంకుంట మరియు ఇతర ప్రదేశములలో స్వచ్ఛ సత్యస్ట ఆవేశం నిర్వహించుట జరిగినది అని సర్కిల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# వారాహి సహిత శత చండీ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం శ్రీ మహాలక్ష్మి చండీకేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వారాహి సహిత శత చండీ యాగంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లోక కళ్యాణం కోసం యాగం కార్యక్రమం చేపట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, యాగం నిర్వాహకులు రాజు, రమ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794